ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.24.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ మాదిరిగానే మినరల్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్‌ను కేంద్రం ఏర్పాటు చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఉస్మానియా యూనివర్సిటీలో పలు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేయనున్నారు.

3. సిపిఐ అగ్రనేత సురవరం సుధాకరరెడ్డి భౌతిక కాయాన్ని హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం ముఖ్ధూం భవన్ లో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పలు పార్టీల నాయకులు ఆయనకు నివాళులర్పించారు.

4. ప్రముఖ కవి , రచయిత, బహు భాషా కోవిదుడు. దాశరధి రంగాచార్య జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**COAL MINISTER-MINERAL EXCHANGE**

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ మాదిరిగానే మినరల్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్‌ను కేంద్రం ఏర్పాటు చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ , సెబీ నిబంధనలకు అనుగుణంగా మినరల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత ఖనిజ ఎక్స్ఛేంజ్ పరిశ్రమలు , వ్యాపారులు, ఇతరులకు మెరుగైన ధరలో వస్తు లభ్యతకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

**NSD**

CM-OU PROGRAMMES (H)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు హాస్టళ్లను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. వీటిలో 1200 మంది విద్యార్థులకు వసతి సదుపాయం కల్పించవచ్చు. గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టళ్ల నిర్మాణికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. పది కోట్ల రూపాయల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులను ప్రారంభిస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాకూర్ ఆడిటోరియంలో తెలంగాణా విద్యారంగంలో మార్పులు , ప్రభుత్వ ప్రణాళిక అనే అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు.

DESK

SURAVARAM : (H) REVISED

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి , పార్లమెంటు మాజీ సభ్యుడు , సురవరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని ఈ ఉదయం హైదరాబాద్ లోని మఖ్దూం భవన్‌కు తరలించారు. నేతలు ,

అభిమానుల సందర్శనార్థం సాయంత్రం వరకు అక్కడే ఆయన భౌతిక కాయాన్ని ఉంచనున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.....

(CM Sound Byte)

సురవరం సుధాకర రెడ్డి జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమా న్ని చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తామని చెప్పారు. పలువురు మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు. వివిధ పార్టీల నాయకులు సురవరం భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అధికారిక లాంఛనాలతో సురవరం సుధాకర రెడ్డి అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.. అధికారిక లాంఛనాలు పూర్తయిన తర్వాత , మఖ్దూం భవన్ నుంచి గాంధీ ఆస్పత్రి వరకు అంతిమ యాత్రనిర్వహించి సురవరం భౌతిక కాయాన్ని గాంధీ ఆస్పత్రికి అందజేయనున్నారు.

–డెస్క్

DASARADHI RANGA CHARYA: (H)

ప్రముఖ కవి, రచయిత, బహు భాషా కోవిదుడు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కార్‌కు ముచ్చెమటలు పట్టించిన యోధుడు దాశరధి రంగాచార్య జయంతి నేడు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాశరధి రంగాచార్యను స్మరించుకుంటూ పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. 1928 ఆగస్ట్24న మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు లో దాశరధి రంగాచార్య జన్మించారు. తెలంగాణ ప్రజల జీవన పోరాటాన్ని, అస్తిత్వాన్ని రంగాచార్య తన రచనల ద్వారా ప్రతిఫలింపజేశారు.

సాహితీవేత్త తెలంగాణ సాయుధ పోరాట యోధుడు. దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

DESK

JANAHITHA YATRA-

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 2 వ విడత జనహిత పాదయాత్ర ఈ సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఉప్పర్ మల్యాల నుండి ప్రారంభమవుతుంది. ఇది కురిక్యాల మీదుగా గంగాధర ఎక్స్ రోడ్ మధురానగర్ చౌరస్త్ర లో ముగుస్తుంది. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఆ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొంటారు.

-పిటిసి, కరీంనగర్

NANO-UREA (Sound Byte)

నానో యూరియా వినియోగించడం ద్వారా యూరియా కష్టాల నుంచి తప్పించుకోవచ్చని నల్లగొండ జిల్లా కనగల్ మండల వ్యవసాయ అధికారి సుచరిత తెలిపారు. ఆకాశవాణితో మాట్లాడుతూ ఆమె.......

(Sound Byte వ్యవసాయ అధికారి సుచరిత) -PTc Nlg

NETANNA:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల నేత కార్మికులకు నేతన్న పొదుపు డబ్బులను ఈనెల 26న అందజేయనున్నట్లు, సిరిసిల్ల చేనేత , జౌళిశాఖ సహాయ సంచాలకుడు జి.రాఘువరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న మంత్రులు చేతులమీదుగా వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

– పిటిసి, రాజన్న సిరిసిల్ల

వేములవాడ భూమి పూజ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులను,ప్రధాన రహదారి నిర్మాణంతో శ్రీకారం చుట్టామని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. 6 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ల తో కలిసి ఆది శ్రీనివాస్ ఈ రోజు భూమి పూజ చేశారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల

**SPORTS DAY:**

జాతీయ క్రీడా దినోత్సవం సంబరాల్లో భాగంగా ఈరోజు కొత్తగూడెంలో 2కె రన్ నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు , యువత, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన , క్రీడాశాఖ అధికారి పరంధామరెడ్డి మాట్లాడుతూ.....

**Sound Byte___ క్రీడాశాఖ అధికారి పరంధామరెడ్డి)**

. -PTC-B.KGM

Krishna Flood Situation –NLG

కృష్ణ పరివాహ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ జలకళ సంతరించుకున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి , 4లక్షల 85వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు.. సాగు నీటి అవసరాల నిమిత్తం మరో 30వేల క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా విడుదల చేస్తున్నారు.

పిటిసి, నల్లగొండ

MID MANEAR:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం మాన్వాడ వద్దగల శ్రీరాజరాజేశ్వర జలాశయం - మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి అధికారులు నీటిని విడుదల చేశారు. నాలుగు గేట్లను ఎత్తి 8 వేలా 018 క్యూసెక్కులు వదులుతున్నారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల

GRAMOTSAV:

గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించి 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం ఈదేశ సంస్కృతి , సంప్రదాయాలకు అద్దం పడుతుందని నల్లగొండ జిల్లా అదనపు ఎస్పీ రమేష్ అన్నారు. నల్గొండలోని మేకల అభినవ్ ఔట్డోర్ స్టేడియంలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17వ ఈశా గ్రామోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

-పిటిసి, నల్లగొండ

RAMANANDA TEERTHA:

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పూర్ లోనీ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ద్వారా నిరుద్యోగులు , మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత వృత్తి శిక్షణ అందిస్తున్నట్టు సంస్థ చైర్మన్ కిశోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

-- పీ టీ సీ యాదాద్రి భువనగిరి

NIRMAL -YOGA

ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలను జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు , ప్రిన్సిపాల్ దుర్గం మహేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు, పిఈటి తిరుపతి తో కలిసి ప్రారంభించారు. నిర్మల్ లో వచ్చే నెల 5 వ తేదీనుంచి జరిగే రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో రాణించి ఆసిఫాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

-పిటిసి, ఆసిఫాబాద్

Badaga festival:

పొలాల అమావాస్య మరునాడు నిర్వహించే బడగ పండగను ఆసిఫాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాబాపూర్ గ్రామంలో రైతులు మట్టితో చేసిన ఎడ్లను ప్రత్యేకంగా పూజించి, ఊరంతా తిరుగుతూ ప్రతి ఇంటిని వేడుకల్లో భాగం చేశారు.

–పిటిసి, ఆసిఫాబాద్

Gandi:

ఆసిఫాబాద్ జిల్లా , వట్టి వాగు ప్రాజెక్టు ప్రధాన కుడికాలువ డి4 కెనాల్ వద్ద పడ్డ గండిని పూడ్చి రైతుల కష్టం తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గండి పడిన ప్రాంతాన్ని రైతులతో కలిసి పరిశీలించారు.

పిటిసి, ఆసిఫాబాద్

Rajanna –Clay ganesh:

పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో కోరారు. పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,వేల మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.